www.aksharadarbar.com
బుధవారం 25, ఏప్రిల్ 2024
అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక వరంగల్ | సంచిక :71 | సంపుటి :02 | పేజీలు : 04 | వెల : 05

నామినేషన్ల జాతర

- ఆరూరి రమేశ్ నామినేషన్ దాఖలు
- రెండో సెట్ నామినేషన్ దాఖలు చేసిన కావ్య, బలరాం నాయక్
- వరంగల్, మానుకోట నుంచి పలువురు స్వతంత్రుల నామినేషన్లు

03

రెండో రాజధానిగా వరంగల్

- టెక్స్ టైల్ పార్క్ ను అభివృద్ధి చేస్తా
- ఔటర్ రింగ్ రోడ్డు.. విమానాశ్రయం తీసుకొస్తా..
- దేవుళ్ల సాక్షిగా రుణమాఫీ చేస్తా.. రాజీనామాకు సిద్ధంగా ఉండు హరీశ్ రావు
- టీవీలో షో లో కాదు.. కాళేశ్వరంలో చర్చకు రా.. కేసీఆర్ కు సవాల్
- బీఆర్ఎస్ కు ఎక్కడ డిపాజిట్ వచ్చే పరిస్థితి లేదు
- అనకొండ ఆరూరి రమేశ్
- బీజేపీది మతపిచ్చి
- మోడీ హయాంలో ధరలు ఆకాశానికి..
- రైతులను ఆదుకోని కేంద్రం
- మడికొండ సభలో నిప్పులు చెరిగిన సీఎం రేవంత్ రెడ్డి

ముఖ్యమంత్రి, టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి తనదైన శైలిలో బీజేపీ, బీఆర్ఎస్ పై నిప్పులు చెరిగారు. వరంగల్ బీజేపీ అభ్యర్థి ఆరూరి రమేశ్ పై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. భూములు లాక్కొనే అనకొండ రమేశ్ అని ఘాటు వ్యాఖ్యలు చేశారు. వరంగల్ అభివృద్ధి బాధ్యత తనదే అన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలను ఎండకట్టారు. టీవీ షో లో కాదు.. కాళేశ్వరంపై చర్చకు రమ్మని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కు రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు. ఆగస్టు15లోగా రైతురుణ మాఫీ చేస్తానని దేవుళ్ల సాక్షిగా చెబుతున్నా.. హరీశ్ రావు రాజీనామా పత్రంతో సిద్ధంగా ఉండూ అని సీఎం సూటీగా చెప్పారు. లోకసభ ఎన్నికల ప్రచారంలో భాగంగా వరంగల్ మడికొండలో జనజాతర సభ బుధవారం నిర్వహించారు. ముందుగా సికింద్రాబాద్ లో కాంగ్రెస్ అభ్యర్థి దానం నాగేందర్ విజయం కోసం ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో పాల్గొని మాట్లాడిన సీఎం అనంతరం మడికొండలో జరిగిన సభలో ప్రసంగించారు. ఈ సభలో ప్రొఫెసర్ కోదండరాం, మంత్రులు శ్రీధర్ బాబు, కొండా సురేఖ, సీతక్క, ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, యశస్విని, నాగరాజు, గండ్ర సత్యనారాయణరావు, కడియం శ్రీహరి, వరంగల్ కాంగ్రెస్ అభ్యర్థిని కడియం కావ్య సీపీఎం, సీపీఐ నేతలు పాల్గొన్నారు.

- అక్షర దర్బార్, వరంగల్ ప్రతినిధి

02

పంద్రాగస్టులోగా రుణమాఫీ చేస్తే

రాజీనామా చేస్తా..

02

- మళ్లీ ఉప ఎన్నికల్లో కూడా పోటీ చేయను
- లేకుంటే సీఎం పదవికి రాజీనామా చేస్తావా..
- రేవంత్ రెడ్డికి మాజీ మంత్రి హరీశ్ రావు సవాల్

ఇంటర్ ఫలితాల్లో బాలికలదే పైచేయి

టాప్‌లో ములుగు జిల్లా

04

ఆ మూడు స్థానాల్లో కాంగ్రెస్ అభ్యర్థుల ఖరారు

- ఖమ్మం మంత్రి వియ్యంకుడు రఘురాంరెడ్డికి
- కరీంనగర్ రాజేందర్ రావు

తెలంగాణ రాష్ట్రంలో మూడు పార్లమెంటు స్థానాల్లో కాంగ్రెస్ అభ్యర్థుల ఖరారుపై నెలకొన్న ఉత్కంఠకు తెరపడింది. కరీంనగర్, ఖమ్మం, హైదరాబాద్ స్థానాలకు కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఎట్టకేలకు బుధవారం అభ్యర్థులను ఖరారు చేసింది. కరీంనగర్ పార్లమెంటు స్థానం నుంచి వెలిచాలా రాజేందర్ రావు, ఖమ్మం నుంచి రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వియ్యంకుడైన రామసహాయం రఘురాంరెడ్డి, హైదరాబాద్ స్థానం నుంచి మహమ్మద్ వలీయుల సమీర్ ను తమ పార్టీ అభ్యర్థులుగా ఎంపిక చేసింది. – అక్షర దర్బార్, వరంగల్ ప్రతినిధి

గన్ మిస్ ఫైర్..

- డీఎస్పీ మృతి
- భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఘటన

04

అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక

రెండో రాజధానిగా..
వరంగల్

- టెక్స్ టైల్ పార్క్ ను అభివృద్ధి చేస్తా
- ఔటర్ రింగ్ రోడ్డు.. విమానాశ్రయం తీసుకొస్తా..
- దేవుళ్ల సాక్షిగా రుణమాఫీ చేస్తా.. రాజీనామాకు సిద్ధంగా ఉండు హరీష్ రావు
- టీవీలో షో లో కాదు.. కాళేశ్వరంపై చర్చకు రా.. కేసీఆర్ కు సవాల్
- బీఆర్ఎస్ కు ఎక్కడ డిపాజిట్ వచ్చే పరిస్థితి లేదు
- అనకొండ అరూరి రమేష్
- అంగి, రంగు మార్చిన అరూరి
- బీజేపీది మతపిచ్చి
- మోడీ హయాంలో ధరలు ఆకాశానికి
- రైతులను ఆదుకోని కేంద్రం
- మడికొండ సభలో నిప్పులు చెరిగిన సీఎం రేవంత్ రెడ్డి

అక్షర దర్బార్, వరంగల్ ప్రతినిధిః ముఖ్యమంత్రి, టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి తనదైన శైలిలో బిజెపి, బీఆర్ఎస్ పై నిప్పులు చెరిగారు. వరంగల్ బిజెపి అభ్యర్థి ఆరూరి రమేష్ పై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. భూములు లాక్కోనే అనకొండ రమేష్ అని ఘాటుగా వ్యాఖ్యలు చేశారు. వరంగల్ అభ్రివృద్ధి బాధ్యత తనదే అన్నారు. బిజెపి, బీఆర్ఎస్ పార్టీలను ఎండకట్టారు. టీవీ షో లో కాదు.. కాళేశ్వరంపై చర్చకు రమ్మని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కు రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు. అగస్టు15లోగా రైతురుణ మాఫీ చేస్తానని దేవుళ్ల సాక్షిగా చెబుతున్నా.. హరీష్ రావు రాజీనామా పత్రంతో సిద్ధంగా ఉండూ అని సీఎం సూటిగా చెప్పారు. లోకసభ ఎన్నికల ప్రచారంలో భాగంగా వరంగల్ మడికొండలో జనజాతర సభ బుధవారం నిర్వ హించారు. ముందుగా సికింద్రాబాద్ లో కాంగ్రెస్ అభ్యర్థి దానం నాగేందర్ విజయం కోసం ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో పాల్గొని మాట్లాడిన సీఎం అనంతరం మడికొం డలో జరిగిన సభలో ప్రసంగించారు. ఈ సభలో ప్రొఫెసర్ కోదండరాం, మంత్రులు శ్రీధర్ బాబు, కొండా సురేఖ, సీతక్క, ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, యశస్వినీ, నాగరాజు, గండ్ర సత్యనారాయణరావు, కడియం శ్రీహరి, వరంగల్ కాంగ్రెస్ అభ్యర్థిని కడియం కావ్య సీపీఎం, సీపీఐ నేతలు పాల్గొన్నారు.

చెత్త సమస్యకు శాశ్వత పరిష్కారం

ఎస్సారెస్పీ స్టేజీ 3 బాధ్యత కాంగ్రెస్ పార్టీదేనన్నారు. వరంగల్ లో టెక్స్ టైల్ పార్క్ ను అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. ఓరుగల్లులో అండర్ డ్రైనేజీ నిర్మాణం చేసి తీరుతామన్నారు. పేరుకే స్మార్ సిటీ కాదని నిజంగానే స్మార్ట్ సిటీగా వరంగల్ ను తీర్చిదిద్దుతా నని స్పష్టం చేశారు. చారిత్రాత్మకమైన ఏకశిల నగరానికి మహర్దశ కల్పించే బాధ్యత తనదేనని పేర్కొన్నారు. హైదరా బాద్ తరహాలో వరంగల్ లో అవుటర్ రింగ్ రోడ్డు నిర్మాణం చేపడుతామని, విమాన సౌకర్యం కల్పిస్తామని వెల్లడించారు. వరంగల్ నగరంలో అతి పెద్ద సమస్య చెత్త సమస్య అని.. ఈ సమస్యకు త్వరలోనే శాశ్వత పరిష్కారం చూపుతామని హామీ ఇచ్చారు. రెండో రాజధానిగా ఓరుగల్లు మహానగరానికి అన్ని అర్హతలు ఉన్నాయని తెలిపారు. వరంగల్ పేరు చెప్పగానే దాశరథి, కాళోజీ, పీవీ, జయశంకర్ గుర్తుకువస్తారని చెప్పారు. ఎంతో చరిత్ర కలిగిన కాకతీయ యూనివర్సిటీని గత పాలకులు పట్టించు కోలేదని, కేయూ పూర్తిగా నిర్వీర్యానికి గురైందన్నారు. వర్సిటీకి నూతన వైస్ ఛాన్సలర్ ను నియమించి అభివృద్ధి చేస్తామని చెప్పారు. వరంగల్ లో నిలిచిపోయిన అన్ని ప్రాజెక్ట్ లను కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిచేస్తుందని పేర్కొన్నారు. వైద్య రంగాన్ని వృద్ధిలోకి తీసుకువస్తామ న్నారు. పరిశ్రమలు, ఐటీ ప్రాజెక్ట్ లు ఏర్పాటు చేసి ఉద్యోగాలు కల్పిస్తామని వివరించారు.

చర్చకు రావాలని కేసీఆర్ కు సవాల్

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పై మాటల తూటాలు పేల్చారు. కేసీఆర్ పని దొంగగా వర్ణించారు. 10ఏళ్లు ముఖ్యమం త్రిగా ఉన్న కేసీఆర్ ఇప్పుడు ప్రతిపక్ష నేతగా అసెంబ్లీకి రావడం లేదని విమర్శించారు. ఆసెంబ్లీకి వచ్చి సమస్యల పరిష్కారం పై మాట్లాడాలి, సలహాలు, సూచనలు ఇవ్వాలి కానీ కేసీఆర్ ఆసెంబ్లీలో రాకుండా ముఖం చాటేస్తున్నాడని ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అవినీతిని ప్రశ్ని స్తామనే, మా కండ్లలోకి చూడలేక కేసీఆర్ సన్నాసి శాసనస భకు రావడం లేదని సీఎం పేర్కొన్నారు. అధికారం కో ల్పోయి తోక తెగిన బల్లిలా ఎగురు తున్నారని బీఆర్ఎస్ నే తలను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. గరు. కట్టిన అద్భుతం ఏమిటో కాళేశ్వరంకు వచ్చి చూపించాలని కేసీఆర్ కు సవాల్ విసిరారు. చిత్తశుద్ధి ఉంటే కాళేశ్వరం రా.. టీవీ షోలో కూర్చొని మాట్లాడం కాదని సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ ఎక్కడ డిపాజిట్ వచ్చే పరిస్థితి లేదని, సచ్చిన పాములా మారారని అన్నారు. నాణానికి ఒకవైపు బిజెపీ, మరోవైపు బీఆర్ఎస్ అని ఆరోపించారు.

అరూరి రమేష్ పై ఫైర్..

అంగి, రంగు, జెండా మారిస్తే ప్రజలు గుర్తుపట్టరా అని ఆరూరి రమేష్ ను ఉద్దేశించి మాట్లాడారు. గులాబి జెండా మాటున చేసిన భూ దందాలు ఇక్కడి ప్రజలకు తెలుసు న్నారు. ఇప్పుడు కాషాయ జెండా కప్పుకుని ప్రజలకు ముందుకు వచ్చాడని ఎద్దేవ చేశారు. భూములు లాక్కొనే అనకొండ ఆరూరి రమేష్ అని ధ్వజమెత్తారు. ఈ అనకొండ కావాలా.. పేదలకు సేవలందించాలనే ఆకాంక్షతో ఉన్న డాక్టర్ కావ్య కావాలో ప్రజలే నిర్ణయించు కోవాలన్నారు. కడియం శ్రీహరి కాంగ్రెస్ పార్టీని సంప్రదిం చలేదని, తానే పెద్దలను పంపించి కాంగ్రెస్ పార్టీలోకి తీసు కువచ్చానని సీఎం స్పష్టం చేశారు. కడియం పార్టీ మారడం అనేది తన ప్రతిపాదనేనని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. రైతులకు అగస్టు 15లోగా రుణమాఫీ చేస్తామని రేవంత్ రెడ్డి మరోసారి స్పష్టం చేశారు. రుణమాఫీ చేస్తే రాజీనామా చేస్తా అన్న హరీష్ రావు రాజీనామా పత్రంతో సిద్ధంగా ఉండాలన్నారు. రామప్పలోని శివుడి, వేయిస్తంభాల రుద్రే శ్వరుడి, మేడారం సమ్మక్క సాక్షిగా రుణమాఫీ చేసి తీరుతా నని స్పష్టం చేశారు. దళితుడిని ముఖ్యమంత్రి చేస్తానని, తల తీసుకుంటానని కేసీఆర్ మాట ఇచ్చి తప్పాడు కానీ రేవంత్ రెడ్డి మాట తప్పడని పేర్కొన్నారు.

తెలంగాణ అభివృద్ధికి బీజేపే అడ్డు..

కాజీపేటకు రావాల్సిన రైల్వే కోచ్ ఫ్యాక్టరీని మహారాష్ట్రకు తరలించి తెలంగాణ అభివృద్ధిని బిజెపి అడ్డుకుందని రేవంత్ రెడ్డి కన్నెర్ర చేశారు. 20కోట్ల ఉద్యోగాలు కల్పిస్తా మన్నా మోడీ 7లక్షలు ఇచ్చి చేతులేత్తేశాడని ఆగ్రహవ వ్యక్తం చేశారు. రైతుల సమస్యలు పరిష్కరించడంలో కాషా యదళం పూర్తిగా విఫలమైందన్నారు. 16నెలల పాటు ఢిల్లీ సరిహద్దుల్లో రైతులు ఆందోళన చేసిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. రైతులకు వ్యతిరేకంగా నల్ల చట్టాలను తీసు కువచ్చిన ఘనత నరేంద్ర మోడీ ఘనత అని ఎద్దేవ చేశారు. స్విస్ బ్యాంక్ నుంచి నల్లధనం తెచ్చి రూ.15లక్షలు ఒక్కొక్క రికి ఇస్తానన్న హామీ ఏమైందని మోడీని ప్రశ్నించారు. ఎవరి ఖాతాలోనైనా డబ్బు జమైందా అని సభకు హాజరైన వారిని ప్రశ్నించారు. విభజన చట్టాన్ని మోడీ సర్కార్ సరిగా అమలు చేయలేదని విమర్శించారు. పెట్రోల్, డిజిల్, గ్యాస్ ధరలు పెంచి ప్రజలకు మోడీ ద్రోహం చేశారన్నారు. సబ్బు, అగర్ బత్తి, అగ్గిపుల్లపై జీఎస్టీ విధించి ప్రజలపై ఆర్థిక బారం బిజెపి మోపిందని పేర్కొన్నారు. బిజెపికి మతపిచ్చి ఉందన్నారు. మతం పేరుతో ప్రజల మధ్య చిచ్చు పెట్టే ప్రయత్నం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజ్యాంగాన్ని మార్చాలని, రిజర్వేషన్లు తొలగించాలని బిజెపి కుట్రలు పన్నుతున్నదని కన్నెర్ర చేశారు. మోడీని ఓడించి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని కోరారు. దేవుడు గుడిలో ఉండాలి.. భక్తి గుండెల్లో ఉండాలన్నారు. దేవుడి పేరుతో ఓట్లు అడిగితే ఓటుతో బుద్ధి చెప్పాలని పిలుపుని చ్చారు.

పంద్రాగస్టులోగా రుణమాఫీ చేస్తే..
రాజీనామా చేస్తా..

- మళ్లీ ఉప ఎన్నికల్లో కూడా పోటీ చేయను
- లేకుంటే సీఎం పదవికి రాజీనామా చేస్తావా..
- రేవంత్ రెడ్డికి మాజీ మంత్రి హరీష్ రావు సవాల్

అక్షర దర్బార్, సంగారెడ్డి : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పంద్రాగస్టులోగా రైతు రుణమాఫీ చేస్తే తన పదవికి రాజీనామా చేస్తానని సిద్ధిపేట ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీష్ రావు ప్రకటించారు. బుధవారం సంగారెడ్డిలో ఆయన విలేఖరుల సమావేశంలో మాట్లాడారు. అధికార పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చేలా చేసే బాధ్యత ప్రతిప క్షంగా మాపై ఉందని ఆయన పేర్కొన్నారు. ఎల్లుండి అసెంబ్లీ ముందు అమరవీరుల స్తూపం వద్దకి నేను వస్తా. ఆగస్ట్ 15 లోపు మీరు ఇచ్చిన అన్ని గ్యారెంటీలు అమలు చేస్తానని ప్రమాణం చెయ్యి. ఆగస్ట్ 15లోపు పూర్తిగా రుణమాఫీ చెయ్యాలి. ఒకవేళ చేస్తే నేను ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తా.. మళ్ళీ ఉప ఎన్నికల్లో కూడా పోటీ చేయనని హరీష్ రావు ప్రకటించారు. మీరు చెయ్యకపోతే సీఎం పదవికి రాజీనామా చేస్తారా. నాకు పదవి కంటే తెలంగాణ ప్రజల సంక్షేమమే ముఖ్యమని అన్నారు. గతంలో కొడంగల్ లో ఓడిపోతే సన్యాసం తీసుకుంటానని చెప్పి తోక ముడిచి మాట తప్పిన వ్యక్తి రేవంత్ రెడ్డి అని ఎద్దేవా చేశారు. ఆరు గ్యారెంటీలను డిసెంబర్ 9నాడు అమలు చేస్తామని మాట తప్పింది కాంగ్రెస్ పార్టీ. ఆరు గ్యారెంటీలను చట్టబద్ధత చేస్తానని చెప్పి మాట తప్పారు. మాట తప్పడం పూటకో పార్టీ మారడం మీ నైజమని హరీష్ రావు తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చమంటే పార్టీ రద్దు చేసుకుంటావా అని తొండి మాటలు మాట్లాడుతున్నారని, అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని సోనియాగాంధీకి లేఖ రాశారు. 120 రోజులు దాటినా నీ గ్యారెంటీలు ఏమయ్యాయని మేము అడుగుతు న్నామని అన్నారు. మహాలక్ష్మీ పథకంలో రూ.2500 మహి ళలకు ఎందుకు ఇవ్వలేదు. రైతులకు ఎకరానికి రైతు బం ధు రూ.15వేలు సాయం ఇవ్వలేదు. ధాన్యానికి రూ.500 బోనస్ ఏది.. నిరుద్యోగులకు భృతి ఏదీ.. బీఆర్ఎస్ పార్టీ అంటే భయం ఎందుకు. రేవంత్ రెడ్డి మాట్లాడితే ఆరు గ్యారంటీల్లో 5 హామీలు అమలు చేశానని చెబుతాడు. కానీ ఏ హామీలు అమలు చేయలేదని విమర్శించారు.

మాజీ సీఎం కేసీఆర్ బస్సు యాత్ర ప్రారంభం

- 28న వరంగల్ కు మాజీ సీఎం

అక్షర దర్బార్, హైదరాబాద్ : తెలంగాణ భవన్ నుంచి బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పోరుయాత్రకు శ్రీకారం చుట్టారు. బస్సు యాత్ర ప్రారంభానికి ముందు తెలంగాణ భవన్‌కు చేరుకున్న కేసీఆర్‌కు మహిళలు ఘన స్వాగతం పలికారు. మొదట భవన్ ప్రాంగణంలోని తెలంగాణ తల్లి విగ్రహానికి కేసీఆర్ పూలమాల వేశారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులకు కేసీఆర్ అభివాదం చేశారు. ఈ నెల 24 నుంచి మే 10 వరకు 17 రోజుల పాటు యాత్ర కొనసాగనుంది. మిర్యాలగూడలో ప్రారంభమై సిద్దిపేటలో జరిగే బహిరంగసభతో యాత్ర ముగియనుంది. దాదాపు ప్రతి పార్లమెంట్ నియోజకవర్గంలో ఒకటి రెండు అసెంబ్లీ నియోజకవర్గాల్లో రోడ్‌షోలు ఉండే విధంగా బస్సు యాత్రను ప్లాన్ చేశారు. పార్లమెంట్ ఎన్నికల్లో తమ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కేసీఆర్ చేపట్టిన బస్సు యాత్ర ఈనెల 28న వరంగల్ కు చేరుకొనుంది.

మావోయిస్టు కుటుంబానికి మంత్రి సీతక్క పరామర్శ

అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : ఛత్తీస్ గఢ్ రాష్ట్రంలో జరిగిన ఎన్ కౌంటర్ లో మృతి చెందిన చిట్యాల మండలం చల్లగరిగె గ్రామానికి చెందిన మావోయిస్టు నేత సిరిపెల్లి సుధాకర్ అలియాస్ శంకరన్న కుటుంబాన్ని బుధవారం రాష్ట్ర పంచాయతీ శాఖ మంత్రి సీతక్క, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పరామర్శించారు. వీరి వెంట కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి గాజర్ల అశోక్, చిట్యాల మండల అధ్యక్షుడు గుట్ల తిరుపతి తదితరులున్నారు.

నివాళులర్పిస్తున్న మంత్రి సీతక్క, ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

ఉపాధి కూలీలతో ప్రతిజ్ఞ చేయిస్తున్న అధికారులు

ఓటు హక్కును వినియోగించుకోవాలి

ఎంపీడీవో పెద్ది ఆంజనేయులు.

అక్షర దర్బార్, పరకాల : పార్లమెంట్ ఎన్నికల్లో వయోజనులంతా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఎంపీడీవో పెద్ది ఆంజనేయులు అన్నారు. బుధవారం మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో ఉపాధి పని ప్రదేశాల్లో కూలీలకు పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ మే 13న జరిగే పార్లమెంటు ఎన్నికల్లో 80 ఏళ్లు దాటిన వారి ఇంటి వద్దనే ఓటు వేసే ఏర్పాటు చేశామని, దివ్యాంగులు, వృద్ధులకు ట్రై సైకిల్ ఏర్పాటు చేశామని తెలిపారు.

పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

వైభవంగా విగ్రహ ప్రతిష్టాపన

హాజరైన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : టేకుమట్ల మండలం మందరోలిపల్లి గ్రామంలో శ్రీ పోచమ్మ, భూలక్ష్మి విగ్రహాల ప్రతిష్టాపన వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. వేడుకలకు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి గాజర్ల అశోక్, టేకుమట్ల జెడ్పీటీసీ పులి తిరుపతిరెడ్డి, మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్, కత్తి సంపత్ పాల్గొన్నారు

ఇంటర్ ఫలితాల్లో కాకతీయ గ్రాడ్యుయేట్స్ హవా

అక్షర దర్బార్, నర్సంపేట : రాష్ట్ర ప్రభుత్వం బుధవారం ప్రకటించిన ఇంటర్ ఫలితాలలో కాకతీయ గ్రాడ్యుయేట్స్ కళాశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. విద్యార్థులు రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించారు. ఎంపీసీలో శ్రీధర్ 990 మార్కులు సాధించి జిల్లా మొదటి స్థానం, రాష్ట్రస్థాయిలో 3వ స్థానం సాధించాడు. ఎంపీసీ ఫస్టియర్ విద్యార్థిని బిందు 465 మార్కులతో రాష్ట్రస్థాయిలో 4వ ర్యాంకు, బైపీసీ విభాగంలో గంగోత్రి 428 మార్కులు, సాహిత్య సీఈసీలో 975 మార్కులు, సుస్రత్ 963 మార్కులను సాధించారు. విద్యార్థులను కళాశాల డైరెక్టర్ గోగుల ప్రభాకర్ రెడ్డి, ప్రిన్సిపాల్ వీరమల్ల మాధవరెడ్డి, ఏవో కూతురు వీరారెడ్డి, అధ్యాపకులు అభినందించారు.

ర్యాంకులను సాధించిన విద్యార్థులను అభినందిస్తున్న కళాశాల యాజమాన్యం

బీజేవైఎం జిల్లా కార్యదర్శిగా లాడే శివ నియామకం

అక్షర దర్బార్, పరకాల : బీజేపీ యువ మోర్చా హనుమకొండ జిల్లా కార్యదర్శిగా శాయంపేట మండలం వసంతపూర్ గ్రామానికి చెందిన లాడే శివ నియమితులయ్యారు. ఈ సందర్భంగా శివ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి, జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ, రాష్ట్ర అధికార ప్రతినిధి కీర్తి రెడ్డి, యువ మోర్చా జిల్లా అధ్యక్షుడు తీగల భరత్ గౌడ్ కు కృతజ్ఞతలు తెలిపారు.



చిన్నారిని ఆశీర్వదిస్తున్న నాగుర్ల వెంకటేశ్వర్ రావు

చిన్నారిని ఆశీర్వదించిన నాగుర్ల

అక్షర దర్బార్, పరకాల : పరకాల పరకాల పట్టణానికి చెందిన రవితేజ ట్రేడర్స్ మామిడి శెట్టి విజయ్-అనూష కుమార్తె సామాన్వి మొదటి పుట్టినరోజు కార్యక్రమానికి రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్ రావు హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. ఆయనవెంట కుంకుమేశ్వర ఆలయ మాజీ చైర్మన్ గందే వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

రోడ్డు నిర్మాణానికి చర్యలు చేపట్టండి

జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : నిమ్మగూడెం, ఆజంనగర్ నుంచి ప్రేమ్ నగర్ వరకు రోడ్డు నిర్మాణ సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా తెలిపారు. బుధవారం మహా ముత్తారం మండల పరిధిలోని నిమ్మగూడెం భూపాలపల్లి మండల పరిధిలోని ఆజంనగర్ నుంచి ప్రేమ్ నగర్ వరకు నిర్మించనున్న రహదారిని ఆర్ అండ్ బీ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు నిర్మాణానికి భూసేకరణ ప్రక్రియ పూర్తి చేయుటకు వివరాలు అందజేయాలని తెలిపారు. దాదాపు 3.5 కిలోమీటర్లు వరకు రహదారికి ఇరువైపులా భూమి అవసరం ఉందని అన్నారు. కలెక్టర్ వెంట ఆర్ అండ్ బీ ఈఈ వెంకటేశ్వర్‌రావు ఉన్నారు.

వసతుల కల్పనకు నిధులు మంజూరు

అమ్మ ఆదర్శ పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు 25 శాతం నిధులు ముందస్తు మంజూరు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా తెలిపారు. బుధవారం మహా ముత్తారం మండలం ఆంజనేయపల్లి గ్రామ ప్రాథమిక పాఠశాలను కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలల్లో చేపట్టనున్న మరమ్మత్తు పనులను పంచాయతీ రాజ్ ఇంజినీరింగ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మ ఆదర్శ పాఠశాలలో 9 రకాల పనులు చేపట్టడానికి అనుమతులు జారీ చేసినట్లు తెలిపారు. పనుల్లో నాణ్యత పాటించాలని తెలిపారు. పాఠశాలలో ఫ్లోరింగ్, మంచినీరు, రూఫ్ లీక్, విద్యుత్, వైట్ వాష్ తదితర పనులు చేపట్టేందుకు రూ.3.64 లక్షలు మంజూరు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆర్ డబ్ల్యూఎస్ ఈఈ నిర్మల, మండల ప్రత్యేక అధికారి వెంకటేశ్వర రావు, పీఆర్ డీఈ శేషగిరిరావు తదితరులు పాల్గొన్నారు.

అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ భవేష్ మిశ్రా

అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక

నామినేషన్ దాఖలు చేస్తున్న కడియం కావ్య

నామినేషన్ దాఖలు చేస్తున్న అరూరి రమేష్

నామినేషన్ దాఖలు చేస్తున్న పోరిక బలరాం నాయక్

నామినేషన్ల జాతర

- అరూరి రమేష్ నామినేషన్ దాఖలు
- రెండో సెట్ నామినేషన్ దాఖలు చేసిన కావ్య, బలరాం నాయక్
- వరంగల్, మానుకోట నుంచి పలువురు స్వతంత్రుల నామినేషన్లు

అక్షర దర్బార్, వరంగల్/ మహబూబాబాద్: పార్లమెంటు సార్వత్రిక ఎన్నికల నామినేషన్ల దాఖలు ఘట్టం గురువారంతో ముగిసిపోనుంది. ఈ నెల18 నుంచి నామినేషన్ల స్వీకరణ ప్రారంభమైన విషయం తెలిసిందే. ఇప్పటికే ప్రతి లోక్ సభ స్థానం నుంచి ప్రధాన రాజకీయ పార్టీల అభ్యర్థులు తమ నామినేషన్లను దాఖలు చేశారు. వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్ అభ్యర్థిగా డాక్టర్ మారెపల్లి సుధీర్ కుమార్, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా కడియం కావ్య నామినేషన్ దాఖలు చేశారు. సుధీర్ కుమార్ తరపున బుధవారం బీఆర్ఎస్ పార్టీ నేతలు ఒక సెట్ నామినేషన్ పత్రాలను ఎన్నికల రిటర్నింగ్ అధికారికి అందజేశారు. కావ్య బుధవారం రెండో సెట్ నామినేషన్ పత్రాలను ఎన్నికల రిటర్నింగ్ అధికారి పి ప్రావీణ్యకు అందజేశారు. ఆమె వెంట అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, స్టేషన్ గణపురం, పరకాల ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, రేవూరి ప్రకాశ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నేతలు ఈవీ శ్రీనివాస్ రావు, రామకృష్ణ తదితరులు ఉన్నారు. నామినేషన్ దాఖలు చేసిన తర్వాత కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కడియం కావ్య మీడియా పాయింట్ వద్ద మాట్లాడుతూ మే 13న జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటు వేసి తనను ఎంపీగా గెలిపిస్తే వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజల ఆశలు, ఆకాంక్షలు నెరవేరే విధంగా విద్యా, ఉద్యోగ, ఉపాధి రంగాల్లో వరంగల్ అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. బీజేపీ అభ్యర్థిగా అరూరి రమేష్ బుధవారం వరంగల్ లోక్ సభ స్థానం నుంచి నామినేషన్ దాఖలు చేశారు. ఆయన వెంట బీజేపీ నేతలు ఎం.ధర్మారావు, రావు పద్మ, డాక్టర్ కాళీ ప్రసాదరావు, గంట రవికుమార్, మురళీధర్ గౌడ్, నిషిధర్ రెడ్డి తదితరులు ఉన్నారు. వరంగల్ పార్లమెంటు స్థానం నుంచి స్వతంత్ర అభ్యర్థులుగా బుధవారం చిలువేరు ప్రతాప్, కొయ్యడ నరేష్, పైతార అచ్యుత్, తాటికాయల సతీష్, బిఎస్పీ పార్టీ అభ్యర్థిగానూ కడియం కావ్య మరో సెట్ నామినేషన్ పత్రాలను ఎన్నికల రిటర్నింగ్ అధికారి ప్రావీణ్యకు అందజేశారు.

మహబూబాబాద్ లో...

మహబూబాబాద్ లోక్ సభ స్థానం నుంచి బుధవారం స్వతంత్ర అభ్యర్థులుగా పాయం శింగరాజు, సోయం కన్నరాజు, జరుపుల లింగ్యానాయక్, జాటోత్ చక్రవర్తి, బానోతు లింగ్యా నాయక్, బీఎస్పీ అభ్యర్థిగా గుగులోతు శేఖర్, గోండు వాన దండకారణ్య పార్టీ అభ్యర్థిగా సుదే వెంకటేశ్వర్లు, బ్లూ ఇండియా పార్టీ అభ్యర్థిగా బానోతు లింగన్న నామినేషన్లు దాఖలు చేశారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బలరాం నాయక్ బుధవారం ఇక్కడి నుంచి రెండో సెట్ నామినేషన్ పత్రాలను ఎన్నికల రిటర్నింగ్ అధికారి అద్వైత్ కుమార్ సింగ్ కు అందజేశారు.

ఇంటర్ ఫలితాల్లో
బాలికలదే పైచేయి

టాప్ లో ములుగు జిల్లా

అక్షర దర్బార్, హైదరాబా : ఇంటర్మీడియట్ ఫలితాలను బుధవారం ఉదయం 11 గంటలకు నాంపల్లిలోని ఇంటర్ బోర్డు కార్యాలయంలో విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం విడుదల చేశారు. ప్రతి ఏడాదిలాగే ఈ ఏడాది కూడా బాలికలదే పైచేయి సాధించారు. ప్రథమ, ద్వితీయ సంవత్సరాల ఫలితాలను ఒకేసారి విడుదల చేశారు. ఫిబ్రవరి 28 నుంచి మార్చి 19 వరకు పరీక్షలు జరిగాయి. ప్రథమ సంవత్సరం జనరల్, ఒకేషనల్ విద్యార్థులు మొత్తం 4,78,723 మంది పరీక్ష రాయగా, ఇందులో 2,87,261 మంది (60.01శాతం) ఉత్తీర్ణత సాధించారు. ద్వితీయ సంవత్సరం జనరల్, ఒకేషనల్ విద్యార్థులు మొత్తం 5,02,280 మంది పరీక్షకు హాజరు కాగా 3,22,432 మంది (64.19శాతం) ఉత్తీర్ణులయ్యారు.

ఫస్ట్ ఇయర్ లో తగ్గిన ఉత్తీర్ణత శాతం

ఇంటర్ ఫస్ట్ ఇయర్ జనరల్ లో గతంతో పోలిస్తే ఉత్తీర్ణత శాతం తగ్గింది. 2020లో 61.08శాతం, 2021లో నూరు శాతం, 2022లో 64.86, 2023లో 62.85శాతం ఉత్తీర్ణత సాధించగా, 2024లో 61.06 పర్సంటేజీ మాత్రమే ఉత్తీర్ణులైనారు. సెకండ్ ఇయర్ లో మాత్రం గతేడాది కంటే కొద్దిగా పెరిగింది. 2023లో 67.27 శాతం ఉండగా 2024లో 69.46 శాతం ఉత్తీర్ణత నమోదైంది. మొదటి సంవత్సరంలో రంగారెడ్డి జిల్లా 71.7శాతంతో టాప్ లో నిలిచింది. రెండో స్థానంలో మేడ్చల్ 71.58, ములుగు జిల్లా 70.01శాతంతో మూడో స్థానంలో నిలిచింది. సెకండ్ ఇయర్ లో ములుగు జిల్లా 82.95శాతంతో రాష్ట్రంలో నెంబర్ వన్ గా నిలిచింది. మేడ్చల్ 79.31శాతంలో రెండో స్థానం, రంగా రెడ్డి 77.63శాతంతో మూడో స్థానంలో నిలిచింది. గీసుకొండ మండలం కీర్తి నగర్ కాలనీకి చెందిన కీర్తి ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షల్లో 470 మార్కులకు గానూ 467 మార్కులు సాధించి రాష్ట్రంలో రెండో ర్యాంకు పొందింది. ఈమె హైదరాబాదు నారాయణ కళాశాలలో ఇంటర్ చదువుతోంది.

గన్ మిస్ ఫైర్..
డీఎస్పీ మృతి

- భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఘటన

అక్షర దర్బార్, కొత్తగూడెం: భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో విషాదం చోటు చేసుకుంది. తుపాకీ మిస్‌ఫైర్ కావడంతో ఓ సీఆర్పీఎఫ్ డీఎస్పీ మృతి చెందారు. ఛాతీలోకి బుల్లెట్ దూసుకెళ్లటంతో ఈ దుర్ఘటన జరిగింది. కొత్తగూడెం జిల్లా చర్ల పూసుగుప్ప 81వ బెటాలియన్‌లో డీఎస్పీ శేషగిరి రావు ప్రమాదవశాత్తు కిందపడటంతో ఆయన చేతిలోని గన్ పేలింది. బుల్లెట్ నేరుగా ఛాతిలోకి దూసుకెళ్లటంతో ఆయనకు తీవ్రగాయాల య్యాయి. వెంటనే బెటాలియన్ సిబ్బంది ఆయన్ను స్థానిక ప్రభుత్వ ఆస్పత్రి తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ డీఎస్పీ మృతి చెందారు. అయితే ఈ ఘటనపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. ఇటీవల హైదరాబాద్ పాతబస్తీలోనూ తుపాకీ మిస్ ఫైర్ అయిన ఘటనలో ఆర్ఎస్సై ప్రాణాలు కోల్పోయాడు. హుస్సేని ఆలం పీఎస్ పరిధిలోని కబూతర్ ఖానా పోలీసు పికెట్ వద్ద విధులు నిర్వహిస్తున్న ఆర్ఎస్సై బాలేశ్వర్ తుపాకీ తూటా తగిలి ప్రాణాలు కోల్పోయాడు. గన్ నుంచి బుల్లెట్ తలలోకి దూసుకెళ్లటంతో అక్కడికక్కడే మరణించాడు. ఇటీవలి కాలంలో మరికొందరు పోలీసులు తుపాకీ మిస్ ఫైర్ అయి ప్రాణాలు కోల్పోయారు. ఈ వరస ఘటనలు పోలీసుశాఖలో తీవ్ర కలకలం రేపాయి.

ట్రాన్స్ కో ఉద్యోగి ఇంట్లో
ఏసీబీ దాడులు

అక్షర దర్బార్, హైదరాబాద్ : బొల్లారంలోని ట్రాన్స్ కో ఉద్యోగి ఇంట్లో ఏసీబీ అధికారులు సోదాలు చేపట్టారు. రూ.34 లక్షలు, 20 తులాల బంగారాన్ని అధికారులు స్వాధీనం చేసుకున్నారు. విద్యుత్ శాఖలో ఏఈగా పని చేస్తున్న అనిల్ రెడ్డి ఆదాయానికి మించి ఆస్తులు కలిగి ఉన్నాడనే ఫిర్యాదుతో ఏసీబీ అధికారులు దాడులు నిర్వహించారు. ఏఈ నివాసంలో రూ.కోటి విలువైన ఆస్తులను గుర్తించారు. అతడి బంధువుల ఇండ్లలో సైతం అధికారులు సోదాలు నిర్వహించారు. అనిల్ రెడ్డి గతంలో రూ.12 వేలు లంచం తీసుకుంటూ పట్టుబడ్డాడు.

వరంగల్ లో కాషాయ జెండా
ఎగుర వేస్తాం..

- దేశంలో మోడీ హవా నడుస్తోంది
- కాంగ్రెస్ కు ప్రజల్లో ఆదరణ లేదు
- బీజేపీ అభ్యర్థి అరూరి రమేష్
- నేడు హనుమకొండకు ఉత్తరాఖండ్ సీఎం రాక

అక్షర దర్బార్, వరంగల్ ప్రతినిధి: వరంగల్ పార్లమెంటు స్థానం నుంచి ఈ ఎన్నికల్లో విజయం సాధించడం ద్వారా ఇక్కడ కాషాయ జెండా ఎగరవేస్తామని ఈ నియోజకవర్గం బీజేపీ అభ్యర్థి, మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్ అన్నారు. వరంగల్ పార్లమెంట్ స్థానం నుంచి బుధవారం బీజేపీ అభ్యర్థిగా నామినేషన్ వేసిన సందర్భంగా వరంగల్ లోని భద్రకాళి అమ్మవారి వద్ద బి – ఫామ్ ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయం నుంచి నేరుగా వరంగల్ కలెక్టర్ కార్యాలయం చేరుకుని ఒక సెట్ నామినేషన్ పత్రాలను ఎన్నికల రిటర్నింగ్ అధికారి పి ప్రావీణ్యకు అందజేశారు. తర్వాత అరూరి రమేష్ మీడియాతో మాట్లాడుతూ నాకూ బీజేపీ అభ్యర్థిగా అవకాశం కల్పించిన కేంద్ర, రాష్ట్ర, పార్లమెంట్ నియోజకవర్గ పార్టీ నాయకులు, కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాదాలని అన్నారు. బీజేపీ నా మీద నమ్మకంతో అవకాశం కల్పించినందుకు పార్టీ కోసం, ప్రజల కోసం అహర్నిశలు కృషి చేస్తానని చెప్పారు. 25న నామినేషన్ ర్యాలీకి పార్లమెంట్ నియోజకవర్గం నుంచి పెద్ద ఎత్తున వరంగల్ కాషాయదళం కదిలి రావాలని అరూరి కోరారు. గురువారం తన నామినేషన్ ర్యాలీకి ముఖ్య అతిథిగా ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామీ, బీజేపీ జాతీయ, రాష్ట్ర నాయకులు పాల్గొంటారని తెలిపారు. రేపటి ర్యాలీని చూసి కాంగ్రెస్ ఖతం అవుతుందని రమేష్ చెప్పారు. వరంగల్ పార్లమెంట్ ప్రజల ఆశీస్సులతో వరంగల్ గడ్డ మీద బీజేపీ జెండా ఎగురవేసి భారీ మెజార్టీతో గెలుస్తున్నామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఏ సర్వేలు చూసిన విజయం బీజేపీ పార్టీదే అని వస్తున్నాయని, అందుకే కాంగ్రెస్ నేతలు మచ్చ లేని నా మీద అవినీతి ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. అవినీతి చేసి ఉంటే నిరూపించే ధైర్యం వారికి ఉందా. అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీకి జనంలో ఆదరణ లేదు.100 రోజుల పాలనలో వారు చేతులెత్తేశారు. ప్రజల నుండి రైతుల నుంచి వ్యతిరేకత మొదలైంది. దేశం, రాష్ట్రంలో మోడీ హవా నడుస్తోంది. ఈ సారి రాష్ట్రంలో అత్యధిక సీట్లు బీజేపీకే వస్తాయని అరూరి అన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు నెరవేర్చలేదు. కాంగ్రెస్ రాగానే కరువు వచ్చింది. ఉమ్మడి వరంగల్ లో కేంద్ర నిధులతో అనేక అభివృద్ధి కార్యక్రమాలు పూర్తి చేస్తున్నాం. వరంగల్ పార్లమెంట్ అభ్యర్థిగా నన్ను ఆశీర్వదించాలని కోరుకుంటున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర పార్టీ క్రమ శిక్షణ కమిటీ చైర్మన్ ధర్మారావు, పార్లమెంట్ ప్రభారి మురళీధర్ గౌడ్, హనుమకొండ, వరంగల్, భూపాలపల్లి జిల్లా పార్టీ అధ్యక్షులు రావు పద్మ, గంట రవి కుమార్, నిశిధర్ రెడ్డి, డాక్టర్ కాళీ ప్రసాద్ రావు, పదాధికారులు పాల్గొన్నారు.